# విశాలి

"మనకు విశాల దృక్పథం కావాలి" అన్నాడు విశ్వనాథం.

విశాల మౌనంగా వింటున్నది.

విశాల, విశ్వనాథంల దాంపత్యానికి వయస్సు నెల నిండ లేదు. పెళ్ళైన తరువాత హనీమూన్‌కు నైనిటాల్ వచ్చారు వాళ్ళిద్దరూ. పగలంతా అటూ యిటూ తిరిగి తిరిగి హోటలు రూమ్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

'నేను దంపతుల మనస్తత్వాల గురించి, ప్రత్యేకంగా ఒక గ్రంథం వ్రాయాలనుకుంటున్నాను. దానికి నీ సహాయం కావాలి నాకు' అన్నాడు విశ్వనాథం.

అతను మనస్తత్వ శాస్త్రంలో డాక్టరు. డాక్టరేట్ లభించిన వెంటనే వివాహం చేసుకున్నాడు.

'నా సహాయమా?' అంది విశాల.

'అవును విశాలా! గ్రంథ రచనకు ముందు మన యిద్దరి జీవితాల పైనే పరిశోధన సాగించా లనుకుంటున్నాను. దానికి నీ సహాయం చాలా అవసరం. మనమధ్య రహస్యాలనేవి ఉండకూడదు; మన గత జీవితంలోని ముఖ్య విషయాలు ఒకరికొకరు చెప్పుకొందాం. సహృదయంతో సరిగ్గా మనం అర్థం చేసుకుని కలసి మెలసి జీవనయాత్ర సాగించాలి మన జీవితంలో అభిప్రాయ భేదాలకే తావుండకూడదు' అన్నాడు విశ్వనాథం.

'అయితే, ముందు మీరే చెప్పండి. తరువాత నేను కూడా చెబుతాను' జవాబిచ్చింది విశాల. విశ్వనాథం చెప్పడం ప్రారంభించాడు.

'నేను కాలేజీలో చదివే




ద్వితీయ బహుమతి రూ. 25

వై. శేషతల్పశాయి

బి. ఎస్. సి (ఫైనల్)

న్యూ సైన్సు కాలేజీ, హైదరాబాద్

రోజులలో శకుంతలతో నాకు పరిచయమైంది. ఎట్లా పరిచయమైందో నాకు గుర్తులేదు. చాల చిత్రంగా మేము దగ్గరై పోయాం. ఇంటర్మీడియేట్ తరువాత ఆమె మెడిసిన్ చదివేందుకు ఆ ఊరు విడిచిపెట్టింది. ఆ క్షణంనించి ఒకటి రెండు నెలలు నేను పడ్డ వ్యథ వర్ణించలేను. కనీసం నాతో తన ప్రయాణాన్ని గురించి కూడా చెప్పకుండా, నిర్దాక్షిణ్యంగా నన్ను విడిచి వెళ్ళిపోయింది. ఇప్పుడు శకుంతల ఏమైందో నాకు తెలీదు. ఆ మధ్య ఎవరో అన్నారు – ఆమె చచ్చిపోయిందని. నవ్వుకుని, అనుకున్నాను—నేను చాలా అదృష్టవంతుడనని ... ఆమెకు మరీ దగ్గర కానందుకూ, నిన్ను పెళ్ళి చేసుకున్నందుకూ."

ముగించాడు విశ్వనాథం. ఆమె తనలో తను నవ్వుకుంది.

"మరి ... నువ్వు ... చెప్పు ..." అన్నాడు విశ్వనాథం. విశాల మెల్లగా మొదలుపెట్టింది.

"ఎంతో అందంగా ఉండేవారాయన..." కాసేపు ఆగింది విశాల.

విశ్వనాథం అన్నాడు—"చెప్పు విశాలా! నేనేం పరాయివాడినా? నీవు చెప్పేదంతా మంచి మనసుతో అర్థం చేసుకుంటా"

విశాల చెప్పసాగింది–"ఆయనకు నేనంటే ఎంతో అభిమానం, ప్రేమానూ. ఒక్క గంట సేపైనా నన్ను వదలి వుండలేక పోయేవారు. నాకూ అట్లా నేఉండేది. రోజూ నా కోసం పండ్లూ, పూలూ తెచ్చేవారు. సాయంకాలంపూట బజారుకో బీచ్‌కో తీసుకు వెడుతూండేవారు. ఆయన నన్ను కౌగలించుకుని, ప్రేమగా మాట్లాడుతూ ఉంటే, నాకెంతో సంతోషంగా ఉండేది" ఇంకా చెబుతూనేఉంది. విశ్వనాథం ఛాతీ ఉప్పొంగుతోంది. కళ్ళు ఎర్రబడసాగాయి. వేడిగాలి ముక్కుపుటాల నుండి వెలువడుతోంది. విశాల ఈ లక్షణాలనన్నీ గమనించికూడా చెప్పడం ఆపుజేయలేదు. 'ఒకసారి ఆయనను విడిచి పదిరోజులుండవలసి వచ్చింది. అప్పుడు నేనెంత బాధపడ్డానో! రోజూ కలలూ, కలవరింతలూను. పదిరోజుల తరువాత తిరిగివచ్చి, ఆయన కూడా అదే మాట అన్నారు..."



# చింత తోపు

పైరుగాలి చల్లగా వీస్తోంది. ఐదు గంటలు కావస్తున్నట్లుంది. పశువులు ఇండ్లకి తిరిగి వెడుతున్నాయి. పాటలు పాడుకుంటూ పోతున్నారు చిన్నపిల్లలు. ఆ దుమ్ము, ఆ నీరెండ శోభ, ఆ పల్లెకు వింత సోయగాన్ని ప్రసాదిస్తున్నాయి. ఒంటరిగా నడుస్తున్నాను. ఆ పల్లెకి వచ్చి రెండు రోజులయింది. వెంకట్రావు చిన్ననాటి స్నేహితుడు. చూసి పోదామని వస్తే వాడికి ఆరు మైళ్ళ దూరంలో వున్న పట్నంలో అర్జెంటు పనివుండి వెళ్ళాడు

ఆరోజు సాయంత్రం నా కేమీ తోచక నా స్నేహితుడి పాలేరు రంగణ్ణి వెంటబెట్టుకుని, పొలాలు దాటి చింత చెట్లు వున్న రోడ్డుపై నడిచాను. చెట్ల క్రింద చింతకాయలు ఏరుకుంటూ ఇద్దరు పిల్లలు మాట్లాడుకుంటున్నారు. 'రాత్రిపూట అయితే అవి మనుష్యలను కొరుక్కుతింటాయిట.' ఒకడు రెండవవాడికి వర్ణించి చెప్పుతున్నాడు. వాళ్ళ అమాయ

---

ద్వితీయ బహుమతి రూ. 25

అబ్బూరి విశ్వేశ్వరరావు

రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీ,
కాజీపేట పోస్టు, వరంగల్ జిల్లా.

---

'విశాలా!' అరిచాడు విశ్వనాథం. విశాల ఆవుజేసింది.

'నువ్వు నన్ను మోసం జేశావు. ఎవరికో మనసిచ్చి నన్ను పెళ్ళి చేసుకున్నావు నిన్ను ... నిన్ను ఏం చేసినా పాపంలేదు...' మాటలు రావడం లేదతనికి.

ఆమె మాట్లాడలేదు. మనస్తత్వ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన అతని అభిప్రాయ వైపరీత్యానికి లోలోపల నవ్వుకుని,

'మీరు నన్ను పూర్తిగా చెప్పనివ్వడంలేదు. జీవితంలో ప్రేమ గొడవలూ, ప్రియుల గొడవలూ తప్ప మరి దేనికి ప్రాముఖ్యం లేదా? డియర్ డాక్టర్! నన్ను తన ప్రాణంకంటె అధికంగా అభిమానించి, అనురాగం అందించిన ఆయన మరెవ్వరో కాదు – మా తాతయ్య. ఆయన యిప్పుడు లేరు. కారు యాక్సిడెంట్‌లో పోయారు'

□□□